జీహెచ్ఎంసీ నిర్లక్ష్యానికి..

నిండు ప్రాణం బలి

నాలా వ్యర్థాలలో పడి యువకుడు మృతి

ఖైరతాబాద్ పీఎస్ పరిధిలో ఘటన

ఖైరతాబాద్, మే 14: జీహెచ్ఎంసీ నిర్ల క్ష్యానికి ఓ యువకుడు నిండు ప్రాణాలు కోల్పోయాడు. ఖైరతాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. ఆనంద్‌నగర్‌కా లనీ నాసర్ స్కూల్ సమీపంలోని నాలాలో గుర్తు తెలియని ఓ యువకుడు చెత్త, వ్యర్థా లలో కూరుకుపోయి ఉన్నాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అతి కష్టం మీద వ్యర్థాల మధ్యలోనుంచి అతడిని బయటకు తీయగా.. అప్పటికే అతడు మృతి చెందినట్టు గుర్తించారు. వ్యర్థాల కోసం దిగి, అందులో కూరుకుపోయి మృతి చెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. మృతుడి చేతిపై రాజు, సునీత, రాధా, సిరివె న్నల అని పచ్చబొట్టు ఉంది. నల్లరంగు జీన్స్, షర్టు ధరించిన ఈ యువకుడి వయస్సు సుమారు 35 ఏండ్లు ఉంటుందని, ఆచూకీ తెలిసిన వారు పోలీసు స్టేషన్‌లో సంప్రదిం చాలని కోరారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖాన మార్చురీకి తర లించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వారం రోజులుగా వ్యర్థాలు అలానే..

వారం రోజుల కిందట గ్రేటర్‌లో భారీ వర్షాలు కురిశాయి. ఈ నేపథ్యంలో ఆనంద్ నగర్ కాలనీలోని నాసర్ స్కూల్ సమీపంలో ఉన్న ఈ నాలాలో పెద్ద ఎత్తున వ్యర్థాలు పేరు కుపోయాయి. జీహెచ్ఎంసీ సిబ్బంది ఆ వ్యర్థాలను తొలగించలేదు. నాలా అడుగు నుంచి 15 అడుగుల ఎత్తు వరకు వ్యర్థాలు పేరుకుపోయాయి. వ్యర్థాల కింద ఉన్న నీరు కనిపించకపోవడంతో ప్రమాదవశాత్తు యువ కుడు నాలాలో పడి మృతి చెంది ఉంటాడని, జీహెచ్ఎంసీ నిర్లక్ష్యం వల్లే ఇది జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

కోర్టుకు క్రిశాంక్ హాజరు

నాంపల్లి కోర్టులు, మే 14 (నమస్తే తెలం గాణ): బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్ 4వ అదనపు చీఫ్ మెట్రోపాలి టన్ మెజిస్ట్రేట్ కోర్టు ఎదుట మంగళవారం హాజరయ్యారు. షరతులతో కూడిన బెయిల్ మంజూరు కావడంతో జైలు నుంచి విడుదలైన తర్వాత మంగళవారం వాయిదా ఉండటంతో కోర్టు ఎదుట హాజరయ్యారు. నెల రోజుల పాటు ప్రతీరోజు 12 గంటలలోపు ఉస్మా నియా యూనివర్సిటీ పోలీసు స్టేషల్‌కు వెళ్లి సంతకం చేయాలని ఉత్తర్వులలో పేర్కొన్న విధంగా ఆయన పాటిస్తున్నారు. రెండో నింది తుడిగా ఎఫ్ఐఆర్‌లో నమోదైన నాగేందర్‌కు 41-ఏ సీఆర్‌పీసీ నోటీసులు జారీ చేయాలని తెలంగాణ హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం నోటీసులు ఆందుకోనున్నారు. మెజి స్ట్రేట్ సెలవుపై ఉండటంతో జూలై వరకు పొడి గిస్తూ కోర్టు వాయిదా వేసింది. అధికారులు చార్జిషీట్ దాఖలు చేసిన తర్వాత కోర్టులో విచా రణ ప్రారంభం కానున్నది.

బీజేపీ నాయకుడిపై కేసు నమోదు

వెంగళరావునగర్, మే 14: పోలింగ్ స్టేషన్ వద్దకు వచ్చిన ఓటర్లు బీజేపీకే ఓటు వేయాలని అభ్యర్థించిన బీజేపీ నాయకుడిపై మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. కూకట్ పల్లికి చెందిన ఎ.విజిత్ వర్మ బీజేపీ తెలం గాణ రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్‌గా వ్యవహ రిస్తున్నాడు. సోమవారం జీటీఎస్ కాలనీ సమీపంలోని టీఎస్ ట్రాన్స్‌కో కార్యాలయం వద్ద ఉన్న పోలింగ్ స్టేషన్‌కు వచ్చే ఓటర్లను ప్రభావితం చేస్తూ కనిపించాడు. నిబంధన లకు విరుద్ధంగా ఓటర్లను ప్రభావితం చేస్తున్న విజిత్ వర్మను మధురానగర్ పోలీసులు అదుపులోకి తీసుకుని, పోలీసు స్టేషన్‌కు తర లించారు. అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాణాలకు నీటి కష్టాలు

బోర్లు పనిచేయకపోవడంతో.. ట్యాంకర్లను తెప్పించుకుంటున్న పోలీసులు

ఓయూ పోలీస్‌స్టేషన్ నుంచి బయటకు వస్తున్న నీటి ట్యాంకర్ (ఫైల్)

శేరిలింగంపల్లి / ఉస్మానియా యూనివర్సిటీ, మే14: నగరంలో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. అపార్టుమెంట్లు, గేటెడ్ కమ్యూనిటీ లకు వాటర్ ట్యాంకర్లు వరస కడుతున్నాయి. ఎండల తీవ్రత నేపథ్యంలో ఇండ్లలో ఉండే బోర్ల నుంచి సరిగ్గా నీళ్లు రాకపోవడంతో హైదరాబాద్‌లో సామాన్య ప్రజలు నీటి కష్టాలు తిరిగి చూడాల్సిన పరి స్థితి ఏర్పడింది. ఇదే క్రమంలో ఇటీవల ఎన్నికల విధుల నిమిత్తం హైదరాబాద్‌కు వచ్చిన పోలీస్ సిబ్బంది, ఎన్నికల అధికారులు సైతం సమస్యలు ఎదుర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, గ్రంథాలయాలు, కమ్యూనిటీ హాల్‌లలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల నిర్వాహణకు వచ్చిన సిబ్బందికి నీటి కష్టాలు తప్పలేదు. వీటితో పాటు పోలీస్‌స్టేషన్ల లోనూ నీటి కష్టాలు అక్కడక్కడ ఎదురవుతున్నాయి. ట్యాంకర్లతో పోలీస్‌స్టేషన్లకు నీటిని తెప్పిస్తున్నారు. కొన్నిసార్లు బుకింగ్ చేసిన రెండు రోజుల వరకు కూడా ట్యాంకర్ రావడం లేదంటూ కొందరు వాపో తున్నారు. పోలీస్‌స్టేషన్ల ఆవరణలో బోర్లు ఉన్నాయి. కొన్నిచోట్ల కృష్ణా వాటర్ కనెక్షన్లు ఉన్నాయి. కాగా వచ్చే మంచి నీరు తక్కువగా రావడం, బోర్ల నుంచి నీరు రాకపోవడంతో కొందరు నీటి ట్యాంకర్లపై ఆధా రపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉస్మానియా యూని వర్సిటీ, గచ్చిబౌలి తదితర ఠాణాలలో నీటి సమ స్యలు ఉన్నాయి. గచ్చిబౌలి ఠాణాలోని సమస్యపై అక్కడి అధికారులను ఆరా తీయడంతో వేసివి తీవ్రత కారణంగా ఉన్న బోరు పనిచేయడం లేదని, ట్యాంకర్ల ద్వారా నీరు సమకూర్చుకుంటున్నామని తెలిపారు. బోరు పనిచేసేంత వరకు వారానికి రెండు ట్యాంకర్లు అవసరం ఉంటాయని వివరించారు. అలాగే, మూడు రోజుల కిందట బోరు పనిచేయకపో వడంతో వాటర్ సమస్య వచ్చిందని, ట్యాంకర్ తెప్పించుకోవడంతో నీటి సమస్య తీరిందని ఉస్మా నియా యూనివర్సిటీ పోలీసులు వెల్లడించారు.

చైన్ స్నాచర్ దొరికాడు

ఖైరతాబాద్, మే 14 :ప్రహరీ దూకి ఇంట్లోకి చొరబడి.. వృద్ధురాలి మెడలో ఉన్న బంగారు గొలుసును లాక్కెళ్లిన దొంగను పోలీసులు పట్టుకు న్నారు. పోలీసుల కథనం ప్రకారం... ఈ నెల 12న శాలివాహన నగర్‌లో ఉన్న విజయలక్ష్మి ఇంటి ప్రహరీ దూకి, ఇంటిలోకి చొరబడిన దుండ గుడు ఆమె మెడలో ఉన్న నాలుగు తులాల బంగారు పుస్తల తాడును తెంచుకొని వెళ్లాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. మంగళవారం నిందితుడిని వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకొని, పంజాగుట్ట పీఎ స్‌లో అప్పగించారు. నిందితుడిని గుంటూరు జిల్లాకు చెందిన కొండేటి నాగ పృథ్వీ (23)గా గుర్తించారు. ప్రస్తుతం ఎల్లారెడ్డిగూడలో ఉంటూ, చదువుకుంటున్నట్లు పోలీసుల విచార ణలో తేలింది. నిందితుడి వద్ద నుంచి బంగారు గొలుసును స్వాధీనం చేసు కోవడంతో పాటు అతడి సెల్‌ఫోన్‌ను కూడా సీజ్ చేశారు.

ఓటు వేయడాన్ని చిత్రీకరించిన వ్యక్తిపై కేసు

బంజారాహిల్స్, మే 14: లోక్‌సభ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రం లోకి సెల్‌ఫోన్ తీసుకువెళ్లడంతో పాటు ఓటు వేసేటప్పుడు వీడియో తీసిన వ్యక్తిపై బంజారాహిల్స్ పోలీస్‌స్టేష న్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. లోక్‌సభ ఎన్నికల పోలింగ్ సందర్భంగా బంజారాహిల్స్ రోడ్ నం. 12లోని ఎన్‌బీటీనగర్‌లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రంలో నవీన్ (42) ఓటు వేయడా నికి వచ్చాడు. తనతో పాటు రహ స్యంగా తెచ్చుకున్న సెల్‌ఫోన్‌తో తాను ఓటేస్తున్న దృశ్యాన్ని చిత్రీకరించాడు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ వీడియో తీసిన ఓటర్ నవీన్‌పై చర్యలు తీసుకోవాలని సెక్టోరియల్ ఆఫీసర్ బి.కళ్యాణి ఇచ్చిన ఫిర్యాదుతో బంజా రాహిల్స్ పోలీసులు ఐపీసీ 188తో పాటు ప్రజాప్రాతినిధ్య చట్టంలోని 132 సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

హోం నుంచి ఓటేసేందుకు వచ్చి..

కవాడిగూడ, మే 14: ఓటు వేయ డానికి వెళ్లిన ఓ మహిళ హోంకు తిరిగి రాకుండా అదృశ్యమైంది. ఈ ఘటన గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. గాంధీనగర్ ఎస్ఐ నాగరాజు రెడ్డి కథనం ప్రకారం.. బన్సీలాల్‌పేటలోని జీరాలో ఉన్న డిజబుల్ హోంలో ఉంటున్న లలిత మానసిక పరిస్థితి బాగాలేదు. ఆమె 1978లో హోంలో చేరారు. అయితే, హోం ప్రతినిధి లూయిసా సోమవారం పార్లమెంట్ ఎన్నికల ఓటింగ్ నేపథ్యంలో లలితతో పాటు మరో పది మందిని గుజరాతి భవన్‌లోని ప్రైవేట్ స్కూల్‌కు తీసుకెళ్లింది. ఓటు వేసిన తర్వాత తిరిగి హోంకు వచ్చారు. అయితే, ఓటు వేయడానికి వెళ్లిన పది మందిని లెక్కించగా.. అందులో లలిత కనిపించలేదు. దీంతో చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించకపోవడంతో మంగళవారం హోం ప్రతినిధి అముల్ రాజ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. లలిత ఆచూకీ తెలిసిన వారు గాంధీనగర్ పోలీసుస్టేషన్‌లో సమాచారం ఇవ్వా లని కోరారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

సాగర్‌లో దూకిన యువకుడు

బోటులో ఎక్కించి కాపాడుతున్న పోలీసులు

రెస్క్యూ చేసిన ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు

ఖైరతాబాద్, మే 14 : ఆత్మహత్య చేసుకుందామని ఓ యువకుడు సాగర్‌లో దూకాడు. ఒడ్డున పడటంతో ఏం చేయాలో పాలుపోక దిక్కులు చూశాడు. బాటసారులు గమ నించి పోలీసులకు సమాచారమిచ్చారు. ట్రాఫిక్ సిబ్బందితో కలిసి లా అండ్ ఆర్డర్ పోలీసులు ఆ యువకుడిని కాపా డారు. సైఫాబాద్ ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ కథనం ప్రకారం.. మంగళవారం మధ్యాహ్నం ఓ యువకుడు లుంబినీ పార్కు సమీపంలో ఆత్మహత్య చేసుకునేందుకు సాగర్‌లోకి దూకాడు. అయితే, నీరు మొకాళ్లోతు మాత్రమే ఉంది. దీంతో ఏం చేయాలో పాలుపోకుండా దిక్కులు చూస్తుం డగా, బాటసారులు గమనించి పోలీసులకు సమాచారమి చ్చారు. వెంటనే సైఫాబాద్ లా అండ్ ఆర్డర్ పోలీసులతో పాటు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వై.రాజశేఖర్ ఘటనా స్థలానికి చేరు కున్నారు. పోలీసులు తాడు సాయంతో అతడిని పైకి తీసుకు వచ్చేందుకు ప్రయత్నించగా, ఫలించ లేదు. దీంతో ట్రాఫిక్ సీఐ రాజశేఖర్ సిబ్బందితో వెంటనే లుంబినీ పార్కుకు వెళ్లి అక్కడ స్పీడ్ బోటు తీసుకొని బాధితుడి వద్దకు చేరుకు న్నాడు. అతడిని సురక్షితంగా రక్షించి, బయటకు తీసుకువ చ్చారు. బాధితుడు బోడుప్పల్‌కు చెందిన సాయిరాం (28)గా గుర్తించారు. తనకు విదేశాలకు వెళ్లాలని ఉన్నదని, తల్లిదండ్రులు పంపించడం లేదని, అందుకే ఆత్మహత్యకు యత్నించినట్లు బాధితుడు పోలీసులకు వివరించాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

తప్పుడు సమాచారమిచ్చిన..

కానిస్టేబుల్, హోంగార్డ్ సస్పెన్షన్

కీసర, మే 14: నగదు పట్టివేతలో పోలీసు ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారమిచ్చిన ఇద్దరు పోలీసులపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ ఘటన కీసర పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసు కుంది. పోలీసు అధికారుల కథనం ప్రకారం.. కీసర మండలం కరీంగూడ చౌరస్తా వద్ద శనివారం సాయంత్రం మొబైల్ టీం కానిస్టేబుల్ శ్రీకాంత్ యాదవ్, హోంగార్డు రాజు గస్తీ తిరుగుతూ.. వాహనాల తనిఖీ చేపట్టారు. ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు పక్కన ఉన్న మార్గం గుండా పల్సర్ బైక్‌పై వెళ్తున్న సాయికుమార్, కార్తీక్‌ను పట్టుకున్నారు. ఆ ఇద్దరు యువకులను తనిఖీ చేయగా.. వారి వద్ద రూ.25 లక్షల నగదు దొరికింది. పెద్ద మొత్తంలో నగదు చూడగానే పోలీసులకు ఒక్కసారిగా దుర్బుద్ధి పుట్టింది. వారిని చాలా సేపు తమ వెంట తిప్పించుకొని, సతాయించి వారి వద్ద ఉన్న నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆ డబ్బులో నుంచి సుమారు రూ.6.7 లక్షలు తెలివిగా కానిస్టేబుల్, హోంగార్డు కాజేసి, మిగతా రూ.18.30 లక్షల నగదును స్వాధీనం చేసుకు న్నట్లు పోలీసు ఉన్నతాధికారులకు సమాచారమిచ్చారు. ఆ డబ్బుకు సంబంధించి పూర్తి ఆధారాలు ఉండటంతో ఈ విష యమై సాయికుమార్, కార్తీక్ కలిసి కీసర ఇన్‌స్పెక్టర్ వెంకట య్యకు వివరించారు. ఇన్‌స్పెక్టర్ వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. ఈ విషయమై డీసీపీ పద్మ, ఏసీపీ మహేశ్ విచారణ చేపట్టి, కానిస్టేబుల్ శ్రీకాంత్‌యాదవ్, హోంగార్డు రాజును సస్పెండ్ చేశారు.

రన్నరప్‌గా సరోజిని

హైదరాబాద్ ఆట ప్రతినిధి, మే 14 : పవర్‌హిట్టర్స్ అండర్-14 టీ- 30 చాంపియన్ షిప్‌లో సరోజిని క్రికెట్ అకాడమీ రన్న రప్‌గా నిలిచింది. మంగళవారం జరిగిన ఫైనల్లో సరోజిని క్రికెట్ అకాడమీపై బీహెచ్ఆర్ క్రికెట్ అకాడమీ ఆరు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత సరోజిని టీమ్ 97 పరుగులకు ఆల్ అవుటైంది. బీహెచ్ఆర్ బౌలర్ నవీన్(4/11) నాలుగు వికెట్లతో విజృంభించాడు. ఆ తర్వాత లక్ష్య ఛేదనకు దిగిన బీహె చ్ఆర్ 4 వికెట్లు కోల్పోయి విజయాన్నందుకుంది. గుహన్(33) రాణించాడు. విఘ్నేశ్, గణేశ్ ఒక్కో వికెట్ తీశారు. టోర్నీలో రన్న రప్‌గా నిలిచిన టీమ్‌ను సరోజిని అకాడమీ చైర్మన్ కిరణ్‌రెడ్డి అభి నందించారు.

హ్యాండ్‌బాల్ జట్టు సహాయక కోచ్‌గా బాలకృష్ణ

హైదరాబాద్ ఆట ప్రతినిధి, మే 14 : భారత పురుషుల హ్యాండ్‌బాల్ జట్టు సహాయక కోచ్‌గా హైదరాబాద్‌కు చెందిన బాలకృష్ణ ఎంపికయ్యాడు. భవన్స్ హ్యాండ్‌బాల్ క్లబ్ ప్రస్తుతం చీఫ్ కోచ్‌గా వ్యవహరి స్తున్న బాలకృష్ణ.. భారత జట్టుకు సేవలందించనున్నాడు. ఈ నెల 14 నుంచి 21వ తేదీ వరకు తాష్కెంట్(ఉజ్బెకిస్థాన్) వేదికగా 4వ సెంట్రల్ ఏషియన్ హ్యాండ్ బాల్ టోర్నీ జరుగనున్నది. ఇందులో బాలకృష్ణ సహాయక కోచ్‌గా వ్యవహరించనున్నాడు.

అన్నదాత.. జర భద్రం

విత్తనాలు, మందుల కొనుగోలులో నకిలీలు

ఫర్టిలైజర్ యాజమాన్యాన్ని నమ్మి మోసపోవద్దు

అవగాహన సదస్సులకు

రైతులు తప్పకుండా హాజరుకావాలి

వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు పాటించండి

సీజన్ దగ్గర పడుతున్నంది. రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల కొనుగోలుకు తొందరపడవద్దని వ్యవసాయ అధి కారులు, శాస్త్రవేత్తల సూచనల మేరకు కొనుగోలు చేయాలని ప్రొ. జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. కొన్ని చోట్ల వేసవిలో సాగు చేసిన వివిధ పంటలకు, ముందు జాగ్రత్తగా ఖరీఫ్‌కు సిద్ధమవుతున్న రైతులు కొను గోలులో ఫర్టిలైజర్ యాజమాన్యాన్ని నమ్మి మోసపోవద్దన్నారు. అలాగని, అందరినీ అదే రకంగా చూడవద్దని, మన జాగ్రత్తలో మనం ఉండాలని రైతులకు సూచించారు. ఆయా పంటలలో చీడ పీడలను సమర్థవంతంగా నివారించాలంటే సమగ్ర సస్యర క్షణ పద్ధతులు పాటించాలన్నారు. రైతులు సస్యరక్షణ మందుల కొనుగోలు, చీడపీడలను సమర్థవంతంగా నివారించే మందు లను కొనుగోలు చేయక తప్పదని, కొనుగోలు చేసే సమయంలో ఈ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

- వ్యవసాయ యూనివర్సిటీ, మే 14

నీటిలో కరిగే ద్రావకం లేదా.. గుళికల రూపంలో లభ్యమ వుతున్న మందును అవసరాన్ని బట్టి ఎంచుకోవాలి. పురుగు, తెగుళ్లను బట్టి పంట దశ, నీటి లభ్యత, సమస్యల తీవ్రతను బట్టి తీసుకోవాలని సూచించారు. నాసిరకం మందుల ప్రభావం ఎక్కువగా చర్మంలోంచి శరీరంలోకి ప్రవేశించే గుణం ఉంటుందన్నారు. మోతాదు పెరిగినప్పుడు పంటపై విష ప్రభావం చూపిస్తుందన్నారు. సస్యరక్షణ మందుల గుణాలపై అవగాహన ఉన్న.. నమ్మకస్తులైన డీలర్ల వద్ద కొను గోలు చేయాలని సూచించారు. తెగుళ్లలో పరుగులను గుర్తించి, దగ్గరలో ఉన్న వ్యవసాయ అధికారి, విశ్వవిద్యా లయ శాస్త్రవేత్తల సిఫారసు మేరకు సస్యరక్షణ మందులను కొనుగోలు చేయాలన్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు అవగాహన సదస్సులు నిర్వహిస్తు న్నారు. ఈ సదస్సులకు రైతులు తప్పక హాజరు కావాల న్నారు. నేల సాంద్రత, స్వరూపం, ఆ ప్రాంత వాతావరణ పరిస్థితులు సమీప వ్యవసాయ అధికారికి తెలిసి ఉందని, వారి సలహా మేరకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేసి వాడాలన్నారు. కొనుగోలు చేస్తున్న మందు వివరాలు పొందుపర్చిన రసీదులను తప్ప నిసరిగా తీసుకోవాలని సూచించారు. మందు విషపూరిత గుణాన్ని బట్టి తక్కువ హాని కలిగించే మందును ఎన్నుకోవా లని, మందు ప్యాకింగ్‌పై త్రీభుజాకారంలో వివిధ రంగుల ద్వారా విష పూరిత గుణాన్ని తెలుపుతారని పేర్కొన్నారు. విత్తన బస్తాలపై వివరాలు ఉంటాయని, ఆ వివరాలను గమ నించాలని సూచించారు. ఈ ఏడాది ప్యాకింగ్ చేసిన బస్తాలు, పురుగు మందులలో ఎరుపు అత్యధిక విషపూ రితం, పసుపు అధిక విషపూరితం, నీలం ఒక మోస్తాడు విష పూరితం, ఆకు పచ్చ రంగు కొద్దిపాటి విషపూరితం, లేబుల్ కాలాన్ని బట్టి మందును ఎంపిక చేసుకోవాలని పేర్కొన్నారు. ఏ పంటపై, ఏ పురుగుకు, ఏ తెగుళ్లకు నిపుణులు సిఫారసు చేసిన మందునే వాడాలన్నారు. తక్కువ కాలంలో విషప్ర భావం కోల్పోయే కొత్త రకాల సస్యరక్షణ మందులను వాడా లని, మందు డబ్బా, మందు ప్యాకెట్ కొనుగోలు చేసే సమ యంలో ప్యాకింగ్ గడువును నిర్ధారించుకుని తీసుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు.



విషపూరిత స్థాయి మందులను గుర్తించడం ఇలా..	
ఎరుపు	అత్యధిక విషపూరితం
పసుపు	అధిక విషపూరితం
నీలం	మోతాదు విషపూరితం
ఆకు పచ్చ	కొద్దిపాటి విషపూరితం
లేబుల్ కాలంను బట్టి మందులను ఎంచుకోవాలి	

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-328125

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-328144

PLOT FOR SALE

★కే॥ 9 లక్షలకే DTCP అప్రూవ్డ్ ప్లాట్లు నియర్ వంగపల్లి/బీబీనగర్ & ఘట్‌కేసర్ HMDA ప్లాట్లు కలవు. మీ పిల్లల భవిష్యత్తుకై ఇప్పుడే కాల్ చేయండి. 9666703666. NT-320393

LAND FOR SALE

★శ్రీశైలం హైవేలో 12 ఎకరాలు DTCP లేఅవుట్ LP No. వచ్చింది మార్కెటింగ్‌కు ఇవ్వబడును. అడ్వాన్స్ రూ॥లు కంపల్సరీ ఉంటుంది. 9177619716. NT-328341

★సాగర్ హైవే ఫేసింగ్ వెంచర్‌కు అనుకూలమైన జోన్‌లో 2 ఎకరాలు మరియు 4 ఎకరాలు & 11.5 ఎకరాలు కలవు. సంప్ర: 9701253555. NT-339504

HOUSE FOR SALE

★New Maruthi Nagar, Dr. A.S. Rao Nagar, ECIL, House for Sale in 323 sq. yds, East Face, 25' Feet Road, @ 2 Cr. Ph: 9959151595. NT-328136

COMMERCIAL FOR SALE

★Commercial 1st Floor Abids 3528 Sft. Attached Men/Women Rest Rooms. Most Suitable for BPO. Chance Deal. Rs. 5,299/- Sft. clr. Title, No dedicated parking. 9948350002. NT-328338

WANTED

jobs Apply Now!

★రియల్ ఎస్టేట్ సంస్థ కొరకు సొంత కారు ఉండి, మా కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు అనుభవము కల్గిన వారికి ఇదే మా ఆహ్వానం. సంప్రదించండి: 7981217883. NT-339501

★Required Qualified & Experienced Lady Teachers for SAV HIGH SCHOOL (EM) Anantha Saraswathi Nagar East Anand Bagh. Contact: 9985645292, 9701264412. NT-327615

RECRUITMENT

★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253. NT-3277-All

JOBS

★Wanted Female Staff Fresher/ Experience - Accountant, Graphic Designer, Office Assistant, - Good Salary - Flexible Timing work in Narayanguda. Ph: 9246509038. NT-327622

BUSINESS OFFER

★ఫ్రాంచైసీ తీసుకోండి లేదా ఒకసారి పెట్టుబడి పెట్టి ప్రతిరోజు లాభాలు పొందవచ్చు అగ్రిమెంట్ కలదు ఆఫీస్ అడ్రస్ నాగోల్ ఎక్స్ రోడ్: 9381721590. NT-339503

CHANGE OF NAME

★I, DARA NIRMALA W/o: Annapureddy Bhupal Reddy, R/o: 1-59, Kismathpur, Rajendranagar, Rangareddy. Changed Name as ANNAPUREDDY VEENA REDDY. NT-328343

★I, ROHIT, S/o. Vijay Kumar Agarwal, R/o. 3-2-364, Kachiguda, Hyd-500 027. Changed My Name as ROHIT KUMAR AGARWAL. NT-6574

★I, CHOUDHARY POOJA MAHENDRAKUMAR, W/o. Soyal Dinesh Choudhary, R/o. H.No. 3-4-272, Masjid Lane, LB Nagar, Hyderabad-500 074, TS. Changed My Name as POOJA CHOUDHARY. NT-328146

★I, MOHD JAFFER ALI, S/o. Abdul Ali, R/o. H.No. 4-13-218, HUDA Sai Nagar, Vanasthalipuram, R.R. Dist-500 070, Telangana. Changed My name as MOHAMMED JAFFAR ALI. NT-327707

★I, ESLAVATH LAXMI, S/o. Eslavath Raju, R/o. Banothu Nagaraju, H.No. 9-10, VI: Devunithanda, Mdl: Chandurthi, Dist: Rajanna Sircilla-505 307, have Changed her Name to BANOTHU NAMITHA. NT-6640

★I, PRITEE AJIT LABHE have Changed My Name after Marriage as NEHA NARENDRA VYAS for future purposes. NT-01112

★I, MEENAPALLY PAVAN RAJ, S/o. Meenapally Prithvi Raj, R/o. 7-1-397/57/1/a, S.R.Nagar, Hyderabad. In My Passport No. E4961137 My Name & Father Name mentioned without Surname as PAVAN RAJ, S/o. Prithvi Raj to correct the same as MEENAPALLY PAVAN RAJ, S/o. Meenapally Prithvi Raj as per Aadhar Card. NT-01111

LOST

★I, RAYI SUNIL KUMAR, S/o. Rayi John, R/o. H.No. 1-259, Padmavathi Homes, Medchal, Medchal-Malkajgiri Dist., T.S. I Lost My Passport bearing No. S1056405 from My Pocket in the Market. If found, pls. Contact me: 8897782273. NT-828145

★I, MANASI CHANDRAVANSHI, D/o. Dharmveer Krishnaprasad Chandravanshi, H.No. 2-56, Plot No. 12A, Khanamet, Serilingampally, TS. Lost My Passport V6758266, while travelling in Madhapur Ayyappa Society DSR Enclave to Cuddle Colive Apt. on 10-05-2024. If found, pls. Cont: 7387914356. NT-327709

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- ప్రతి అదనపు లైనుకు రూ.75/- Cell: 9848077852

కూకట్‌పల్లి, పేట్‌బషీరాబాద్	9182777202	జీడిమెట్ల, సుభాష్‌నగర్	9182777126
ఉప్పల్, తార్నాక	9182777806	బోరబండ, మియాపూర్	9182777805
మల్కాజ్‌గిరి, E.C.I.L	9182777125	L.B.నగర్, వనస్థలిపురం	9182777209
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్	9182777204	కూకట్‌పల్లి, బాలానగర్	9182777205